


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
15-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 246

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సతీశన్ ఆచరణాత్మక రాజకీయవేత్త



- సీఎల్పీ నాయకుడిగా ఎంపిక
- అధిష్టానం నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తిలో రమేశ్ చెన్నితాల!
- ఐయూఎంఎల్ ఒత్తిడితోనే సతీశన్ ఎంపిక
- క్షేత్రస్థాయిలో అండగా నిలిచిన నేతలు, కార్యకర్తలు
- 18న సీఎంగా ప్రమాణ స్వీకారం

2లో



## ఉత్తర్ ప్రదేశ్‌లో తుఫాను బీభత్సం..

- ఒక్కరోజే 100 మంది మృతి..
- హోరు గాలులు, వర్షంతో అల్లాడిన యూపీ..
- థండర్‌స్క్వాల్ ఎఫెక్ట్ కారణమని చెబుతున్న నిపుణులు..

2లో

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు, తుఫాన్ అతలాకుతలం చేసింది. బుధవారం రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ వర్ష బీభత్సానికి రాష్ట్రంలో 100 మంది మరణించారు. ఒక్క ప్రయాగ్‌రాజ్‌లోనే 21 మంది మృతి చెందారు.



## తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమే!

- అమెరికా సరిగ్గా వ్యవహరించకపోతే ఘర్షణ తప్పదు
- డొనాల్డ్ ట్రంప్‌కు తేల్చిచెప్పిన చైనా అధినేత జిన్‌పింగ్
- బీజింగ్‌లో సమావేశమైన ఇరువురు నేతలు
- ఇరాన్ యుద్ధం, ఇంధన భద్రత, వాణిజ్యంపై విస్తృత చర్చలు
- సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయం
- ఇరాన్ అణ్వాయుధాలు సొంతం చేసుకోవడానికి వీల్లేదని స్పష్టీకరణ
- వైట్‌హౌస్‌ను సందర్శించాలని జిన్‌పింగ్ దంపతులకు ట్రంప్ ఆహ్వానం

## స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

విస్తృతస్థాయిలో పార్టీ నేతల సమీక్షలు

నేడు సాధకులతో పవన్ కళ్యాణ్ భేటీ



2లో

### నీట్-యూజీ2026 రద్దు...

# మోడీ సర్కార్ ఫెయిల్

**యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన మోదీ సర్కారు**



- పేపర్ లీకైతే సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోరా?
- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,మే14: నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన

- మిగతా 2వ పేజీలో



## మరోసారి లాయరైన మమత

- టీఎంసీ కార్యకర్తలు, మైనారిటీలపై దాడులు జరిగాయి
- ఎన్నికల అనంతర హింసపై కలకత్తా హైకోర్టులో వాదనలు
- శాంతిభద్రతలను కాపాడాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశం

2లో



## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

- తాడేపల్లిలో వైఎస్ జగన్‌తో భేటీ అయిన కొడాలి నాని
- పార్టీ మారతారన్న ప్రచారానికి ఫొటోతో సమాధానం
- ఇటీవల బీజేపీ ఎమ్మెల్యేతో ఆలయాల సందర్శనతో పెరిగిన ఊహాగానాలు
- పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చించినట్లు వెల్లడి

### ఫార్ములా ఈ-కార్ రేసు...

## కేటీఆర్‌కు నోటీసులు

కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు

జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం

ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్

2లో




# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం..

- ఆదాయ వృద్ధికి సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగం
- 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యం
- ఖనిజాలకు విలువ జోడించి ఆదాయం పెంచుకోవాలని సూచన
- పన్ను చెల్లింపుదారులను వేధించకుండా టెక్నాలజీతో వసూళ్లు చేయాలని ఆదేశం
- ఎర్రచందనం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించేలా ప్రణాళిక

2లో

పన్ను ఎగవేతలను అరికట్టి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న లీకేజీలను సమూలంగా మూసివేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఒక ఆయుధంగా వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, రవాణా వంటి కీలక శాఖల్లో ఏఐ ఆధారిత టూల్స్ వాడటం ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించి, నిబంధనల ఉల్లంఘనలను నివారించాలని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత జీఎస్టీ రిటర్న్ స్క్రూటినీ వంటి విధానాలతో పారదర్శకత పెంచాలని, అయితే పన్ను చెల్లింపుదారులను ఎలాంటి వేధింపులకు గురిచేయకుండా టెక్నాలజీ సాయంతో వసూళ్లు జరపాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

- మిగతా 2వ పేజీలో



## ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్‌కు నోటీసులు

సిటీ కోర్టులు, (హైదరాబాద్): ఫార్ములాఈ రేస్ కేసులో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నాంపల్లిలోని ఏసీబీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏసీబీ అధికారులు దాఖలు చేసిన చార్జిషిట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు కేటీఆర్ (ఏ1)తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ (ఏ2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి (ఏ3)కి గురువారం నోటీసులు జారీ చేసింది. జూలై 31న కోర్టులో హాజరుకావాలని తెలిపింది. స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు (ఏ4), యూకేకు చెందిన ఎఫ్ఈఓ సంస్థ (ఏ5)లను కూడా ఏసీబీ ఈ కేసులో నిందితులుగా చేర్చింది. హెచ్ఎండీఏకు చెందిన రూ.55 కోట్లకు పైగా నిధులను విదేశీ సంస్థలకు నిందితులు మళ్లించినట్లు ఏసీబీ అభియోగాలు మోపింది. ఆర్థిక లావాదేవీలు, తదితరాలకు సంబంధించి దాదాపు వెయ్యికి పైగా పత్రాలను కోర్టుకు సమర్పించింది. ఈ మేరకు చార్జిషిట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పత్రాల పరిశీలన అనంతరం విచారణకు స్వీకరించనుంది.

**రూ. 54.89 కోట్ల మళ్లింపు ఆరోపణలు**

కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, అర్వింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ వద్ద ఫార్ములాఈ కార్ రేస్ పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా నిబంధనలు ఉల్లంఘించి హెచ్ఎండీఏకు చెందిన రూ. 54.89 కోట్లను విదేశీ కంపెనీ ఖాతాల్లోకి మళ్లించారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ నిధుల విషయంలో ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ 2024 డిసెంబర్ 18న ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా డిసెంబర్ 19న ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పటికే కేటీఆర్ తదితరులు విచారించింది.

## ఉత్తర్ ప్రదేశ్‌లో తుఫాను బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

భదోహిలో 18 మంది, మీర్జాపూర్‌లో 15 మంది, ఫతేపూర్‌లో 10 మంది, ఉన్నావ్, బదాయూన్‌లలో చెరో ఆరుగురు, ప్రతాప్‌గఢ్, బరేలీలలో చెరో నలుగురు, అలాగే సీతాపూర్, రాయ్‌బరేలి, చందౌలీలలో ఇద్దరు చొప్పున మరణించారు. మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. 24 గంటల్లో ఆర్థిక సాయాన్ని పంపణీ చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఉత్తర్ ప్రదేశ్‌లోని ఐదారు జిల్లాల్లో హోరుగాలి, వర్షం బీభత్సం సృష్టించింది. హోర్డింగులు, రేకుల షెడ్లు కూలిపోయాయి. చాలా ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరియాయి. థండర్ స్క్వాల్ అనేది సాధారణ వర్షం కాదు. ఇది చాలా వేగంతో కదిలే తుఫాను. భూమిపై ఉన్న వేడి గాలి, దానిపై ఉన్న చల్లగాలుల మధ్య ఏర్పడే ఉష్ణోగ్రత వ్యత్యాసాల వల్ల ఇది ఏర్పడుతుంది. ఈ రెండు గాలులు ఢీకొట్టడం వల్ల భారీ క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతాయి. ఉరుములు, మెరుపులతో భారీ గాలుల వర్షం ఏర్పడుతుంది. గాలి వేగం గంటలకు 50-100 కి.మీ ఉంటుంది. మే నెలలో ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం వల్ల ఇలాంటి తుఫానులు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుంది.

## నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## సతీశన్ ఆచరణాత్మక రాజకీయవేత్త

న్యూఢిల్లీ/తిరువనంతపురం: కేరళ కొత్త ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై 10 రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు, ఊహాగానాలకు తెరపడింది. సీనియర్ నేత వి.డి.సతీశన్‌కు సీఎం పీఠం కట్టబెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం గురువారం నిర్ణయించింది. ఇప్పటిదాకా జరిగిన చర్చల ఆధారంగా సతీశన్‌ను కాంగ్రెస్ శాసనసభాపక్ష(సీఎల్పి) నాయకుడిగా నియమించాలని నిర్ణయించినట్లు కేరళ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వెల్లడించారు. ఆమె గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, సీనియర్ నేత జైరామ్ రమేశ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 7న తిరువనంతపురంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో.. రాష్ట్రంలో సీఎల్పికి కొత్త నాయకుడిని నియమించే విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పూర్తి అధికారం కట్టబెడుతూ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

# పన్ను ఎగవేతలకు ఏఐ అస్త్రం..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,27,506 కోట్ల భారీ ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,10,643 కోట్లుగా నమోదైందని, ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని అధికారులు సీఎంకు వివరించారు. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. పొరుగు రాష్ట్రాల ఆదాయ పద్ధతులను విశ్లేషించి, మన రాష్ట్రంలోనూ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఖనిజాలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) చేయడం ద్వారా గనుల శాఖ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనాన్ని అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేలా చూడాలని, దాని నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రాష్ట్రానికి భారీ ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అలాగే, రేర్ ఎర్త్ మినరల్స్ ద్వారా కూడా గనుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పెట్టుబడులకు అనుగుణంగా ఆదాయం పెరగాలి**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్న పెట్టుబడులకు అనుగుణంగా పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులు వాస్తవరూపం దాల్చుతున్న కొద్దీ జీఎస్‌డీపీ, ఆదాయాలు పెరగాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని గ్రోత్ రేట్ లక్ష్యాలను నిర్దేశించుకుంటే, రాష్ట్రవ్యాప్త లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయని, 22ఏ వంటి భూ వివాదాలు పరిష్కారమైతే ఆదాయం మరింత పెరుగుతుందని అంచనా వేశారు. వాహనాల రిజిస్ట్రేషన్లను 24 గంటల్లో పూర్తి చేయాలని, ఈవీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని రవాణా శాఖకు సూచించారు. పురపాలక, పంచాయతీరాజ్ శాఖల్లో పన్నుల వసూళ్లను క్రమబద్ధీకరించాలని, జీఐఎస్, డ్రోన్ సర్వేల ద్వారా అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు కీలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

విజయవాడ,మే14 : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయంగా కీలకంగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగబోయే ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల బలం మరోసారి చాటనుంది. ప్రత్యేకంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే వ్యూహరచన ప్రారంభించాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ వార్డుల పునర్విభజన, రాజకీయ పరిస్థితులపై విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తోంది. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లాల వారీ నివేదికలు సమర్పించడం, కూటమి వ్యూహాలపై చర్చించడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ సమావేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ దృష్టి సారించింది. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వార్డులు, డివిజన్ల పునర్విభజన అంశంపై కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ భేటీకి పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, వార్డుల పునర్విభజన, కూటమి వ్యూహాలపై సమగ్ర చర్చ జరిగింది. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ కమిటీలు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా ? గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాల వారీగా స్థానిక సంస్థల రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేశాయి. కమిటీ సభ్యులు ఆయా జిల్లాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పర్యటించి స్థానిక రాజకీయ పరిస్థితులను పరిశీలించారు. ప్రత్యేకంగా కూటమి బలాబలాలు, వార్డుల పునర్విభజన ప్రభావం, స్థానిక నాయకత్వ పరిస్థితులు, ఓటర్ల ధోరణి, ఎన్నికల వ్యూహాలు వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలను నాదెండ్ల మనోహర్‌కు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సమావేశంలో కూటమి స్ఫూర్తిని కొనసాగిస్తూ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి స్థానిక స్థాయిలో కూడా సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లోకి వెళ్లే విధానం, స్థానిక నాయకుల సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, కమిటీలు సమర్పించిన నివేదికలను నాదెండ్ల మనోహర్.. పవన్ కల్యాణ్‌కు అందజేయనున్నారు. ఆ నివేదికల ఆధారంగా స్థానిక ఎన్నికలపై జనసేన తుది వ్యూహాన్ని రూపొందించే అవకాశం ఉంది. ఇక జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. 300కు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను పార్టీ హైకమాండ్ ప్రత్యేకంగా గుర్తించి ఈ సమావేశానికి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొననున్నారు. ఇటీవల జనసేన చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు కార్యకర్తలు విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను ప్రోత్సహించేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## మరోసారి లాయరైన మమత

కోల్‌కతా/న్యూఢిల్లీ: టీఎంసీ అధినేత్రి, పశ్చి మ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ మరోసారి నల్ల కోటు వేసుకుని కోర్టులో వాదనలు వినిపించారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతర హింస పెచ్చరిల్లిందంటూ ఆరోపించారు. టీఎంసీ కార్యకర్తలు, మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్ సందర్భంగా అక్రమాలు జరిగాయంటూ ఫిబ్రవరిలో మమత నల్లకోటు ధరించి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడం తెల్సిందే. కాగా, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మే 4వ తేదీ నుంచి టీఎంసీ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తలపై దాడు లు జరుగుతున్నాయని సిర్పన్యా బందోపా ధ్యాయ వేసిన పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సారథ్యంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఎంపీ కల్యాణ్ బెనర్జి కుమారుడైన సిర్పన్యా బందోపాధ్యాయ ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. హైకోర్టులో మొదటిసారిగా హాజరైన మమత.. కల్యాణ్ బెనర్జీకి తోడుగా వాదనలు వినిపించారు. దాడులకు పాల్పడే వారి నుంచి ప్రజలను కాపాడాలని హైకోర్టు ను కోరారు. ఎన్నికల అనంతరం జరిగిన దాడుల్లో కనీసం 10 మంది చనిపోగా, 160 మంది టీఎంసీ కార్యాలయాలను ధ్వంసం చేశారని, కనీసం 2 వేల హింసాత్మక ఘటనలు నమోదయ్యాయని చెప్పారు. చేపలు, మాంసం దుకాణాలనూ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. కోల్‌కతాలో అక్రమ కట్టడాలను కొత్తగా వచ్చిన సువేందు అధికారి ప్రభుత్వం కూల్చివేస్తుండటాన్ని మమత ప్రస్తావిస్తూ 'యూపీ మాదిరిగా బెంగాల్ బుల్‌డోజర్ రాష్ట్రం కాదు'అని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. స్పందించిన ధర్మాసనం.. క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను తప్పనిసరిగా కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హింసాత్మక వాతావరణంలో ఇళ్లు వదిలి వెళ్లిపోయిన వారు తిరిగి సురక్షితంగా చేరుకునేందుకు అనువైన వాతావరణం కల్పించాలని కోరింది. ఈ విషయంలో పార్టీలకతీతంగా వ్యవహరించాలంది. మూడు వారాల్లోగా అఫిడవిట్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమే!

బీజింగ్: తైవాన్ విషయంలో చైనా అధినేత షీ జిన్‌పింగ్ తన మనసులోని మాటను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నేరుగా చెప్పేశారు. తైవాన్‌ను ఎప్పటికైనా చైనాలో విలీనం చేసుకోక తప్పదని పరోక్షంగా స్పష్టంచేశారు. ఈ విషయంలో ఎవరు అడ్డుతలిగినా లెక్కచేయబోమని పేర్కొన్నారు. తైవాన్ అంశంలో సరిగ్గా వ్యవహరించకపోతే చైనా, అమెరికాల మధ్య వివాదాలు, తీవ్ర సంఘర్షణలు తలెత్తవచ్చని ట్రంప్‌తో జిన్‌పింగ్ అన్నారు. తైవాన్ కోసం యుద్ధానికైనా సిద్ధమని సంకేతాలిచ్చారు. రాజధాని బీజింగ్‌లో ట్రంప్, జిన్‌పింగ్ గురువారం సమావేశమయ్యారు. ఇరాన్ యుద్ధం, ఇంధన భద్రత, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై దాదాపు రెండు గంటలపాటు విస్తృతస్థాయిలో చర్చించుకున్నారు. ప్రపంచ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకొని హోర్మూజ్ జలసంధిని వెంటనే తెరవాల్సిన అవసరం ఉందని ఇరువురు నేతలు ఉమ్మడిగా తేల్చిచెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌ను సందర్శించాలంటూ జిన్‌పింగ్ దంపతులను ట్రంప్ ఆహ్వానించారు. నిర్మాణాత్మక ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడమే ధ్యేయంగా చైనా, అమెరికాలు ఒక నూతన విధానంపై అంగీకారానికి వచ్చాయని జిన్‌పింగ్ పేర్కొన్నారు. వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనాఅమెరికా సంబంధాలను నిర్మించాలనే కొత్త విధానంపై ట్రంప్‌తో ఏకీభవించానని ఉద్ఘాటించారు. ఈ నూతన విధానం రాబోయే మూడేళ్లు, ఆ తర్వాత కూడా ద్వైపాక్షిక సంబంధాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుందని, దీనిని ఇరు దేశాల ప్రజలు, అంతర్జాతీయ సమాజం కూడా స్వాగతించాలని చెప్పారు. చైనాఅమెరికా సంబంధాల్లో తైవాన్ సమస్య అత్యంత ముఖ్యమైన అంశంగా మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. ఈ సమస్యను సరిగ్గా పరిష్కరిస్తే ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో స్థిరత్వం నెలకొంటుందని.. లేనిపక్షంలో సంఘర్షణలను ఎదుర్కోవాల్సి రావొచ్చని, ద్వైపాక్షిక సంబంధాలు దారుణంగా దెబ్బతింటాయని జిన్‌పింగ్ వెల్లడించారు. అందుకే తైవాన్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అమెరికాకు సూచించారు.

## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తన రాజకీయ భవిష్యత్తుపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి ఒక్క ఫొటోతో తెరదించారు. ఆయన బీజేపీలో చేరబోతున్నారంటూ వచ్చిన వార్తలకు చెక్ పెడుతూ, బుధవారం తాడేపల్లిలోని నివాసంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాత ఆయన స్వయంగా సోషల్ మీడియాలో ఫొటోను పంచుకోవడంతో పార్టీ మార్పు చర్చకు ముగింపు పడినట్లయింది. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కొడాలి నాని రాజకీయంగా పెద్దగా క్రియాశీలకంగా కనిపించలేదు. మధ్యలో అనారోగ్య సమస్యలతో ముంబైలో చికిత్స తీసుకుని కోలుకున్నారు. ఆ తర్వాత కూడా ఆయన గుడివాడ నియోజకవర్గానికి, ఏపీ రాజకీయాలకు కొంత దూరంగానే ఉన్నారు. ఈ క్రమంలో మార్చి నెలలో మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మాతే కుటుంబంతో కలిసి శ్రీకాళహస్తి, తిరుమల, విజయవాడ కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేతో కలిసి ఆయన ఆలయాలను దర్శించుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో కొడాలి నాని వైసీపీని వీడి, కాషాయ కండువా కప్పుకోవడం ఖాయమంటూ మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈఈ ఊహాగానాలకు సమాధానం ఇచ్చేలా కొడాలి నాని తాజా అడుగు వేశారు. జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చించామని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# నీట్ పరీక్షా పత్రాల లీకేజ్ దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం



**మిర్యాలగూడ మే 14:- (ప్రభాత సూర్య):** నీట్ పరీక్ష ప్రశ్నపత్రల లీక్ కు నిరసనగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆదేశాలు, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సూచనల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస అధ్యక్షుడు అజహరుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం మోడీ దిష్టి బొమ్మ దహనం రాజీవ్ చౌక్ వద్ద దగ్ధం చేశారు. నీట్ -2026 పరీక్షా పత్రం లీక్ కారణంగా పరీక్ష రద్దు కావడంతో దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర గందరగోళం, మానసిక ఆందోళనకు గురయ్యారు. గత 10 ఏళ్ల బీజేపీ పాలనలో ఇప్పటికి 89 సార్లు వివిధ పరీక్ష పత్రాలు లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న లీక్ కుంభకోణాలను ప్రోత్సహిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి నిరసనగా, బాధిత విద్యార్థులకు సంఘీభావంగా మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మణి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నకిరెకంటి భాస్కర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు కోదాటి అనిల్, నాగునాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్, గడగోజు అశోక్, చంటి, వినయ్, నుమాన్, చిలక విజయ్, తేజ అనపురి సాయి, నియోజకవర్గ, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు, భూమిలోని సేంద్రియ పదార్థాలు పోషకాలు నశిస్తాయి



**మిర్యాలగూడ, మే 14:- (ప్రభాత సూర్య)** వరి కోతల అనంతరం కొయ్యలను పొలాల్లో కాల్చవద్దని, కాల్చడం వల్ల భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి, ప్రజారోగ్యానికి నష్టం వాటిల్లుతుందని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఒ ఎం. ఋష్యేంద్రమణి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం నందిపాడులో వరి కోతలయిన పొలాలను పరిశీలించి వరి కొయ్యలకు మంట పెట్టడాన్ని గమనించి ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే నేలలోని సేంద్రియ పదార్థాలు, పోషకాలు నశిస్తాయన్నారు. వేడికి నేలలో ఉండే వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలతో వాతావరణ మార్పులకు దారితీస్తుందన్నారు. వెలువడే పొగ వల్ల శ్వాస సమస్యలు, దగ్గు, కంటి మంట, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ, నీటి చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి పడిపోతుంది, భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థ్యం తగ్గి, చౌడుగా మారుతుందన్నారు. కోతల తర్వాత వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే ఉంచాలని సూచించారు. స్ట్రా చాంఫర్ లేదా షెడ్డర్ యంత్రంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేయాలన్నారు. పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటవేటర్తో 25 రోజులలో రెండుసార్లు దమ్ము చేస్తే వరిగడ్డి కుళ్లి పంటకు సేంద్రియ కర్బనం అందుతుంది, తర్వాత వరి నాట్లు వేసుకోవాలని రైతులకు వివరించారు. కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారులు అఫ్రిన్, షఫి, గోపి, జ్యోతి, రైతులు -రవి, సైదులు, మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

## సరిత తిరుపతయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బుగ్గ నవీన్....



**ఆలేరు మే 14 ప్రభాత సూర్య:** హైదరాబాద్‌లో తెలంగాణ గొర్రెల మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సరిత తిరుపతయ్యను ఆలేరు కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుగ్గ నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమ సమాజానికి సముచిత గౌరవం కల్పిస్తూ, గొర్రెల మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ పదవిని సరిత తిరుపతయ్య అప్పగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతయ్య గొల్ల కురుమల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, గొర్రెలు--మేకల పెంపకందారుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని నవీన్ కోరారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఘన సన్మానం





**సంస్థాన్ నారాయణపురం, మే 14 ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025 -26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసిన పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చదివి పాఠశాలలో 100% పదవ తరగతిలో పాస్ అవ్వడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అలాగే 500 పైన మార్కులు వచ్చినటువంటి విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. విద్యార్థులు ఇలాగే చదువులో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. పాఠశాలకు ఎలాంటి సమస్యలు ఉన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మన ఊరు మనబడి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సింగం బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునుగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్, మారగొని శంకర్ గౌడ్, ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి క్లాస్మేట్ కూతురి వివాహానికి అండగా 2001/02 విద్యార్థులు

### 42 వేల 603 రూపాయలు అందజేత



మునుగోడు, మే 14(ప్రభాత సూర్య): మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 02 సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసుకున్న ఎండి సహేద ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూతురు వివాహం చేస్తుంది..సమస్యను తెలుసుకున్న తోటి విద్యార్థులు తమకు వీలు అయినంత మేర మొత్తం 42603 రూపాయలు జమ చేశారు. గురువారం రోజు మునుగోడు మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన సహేద కూతురి వివాహంలో కుటుంబసభ్యుల సమక్షంలో 42603 రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు..ఆపదలో మేము ఉన్నాం అంటూ ఆదుకున్న నా తోటి విద్యార్థులకు సహేద, కృతజ్ఞతలు తెలిపారు..ఆపదలో పేదింటి ఆడపిల్ల వివాహానికి తమ వంతుగా సహాయం అందించడం అభినందనీయం అని, అండగా నిలిచిన 2001 / 02 విద్యార్థులను పలువురు ప్రశంసించారు..ఈ కార్యక్రమములో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు, ఈద ప్రవీణ్, శ్రవణ్, గాలి సైదులు, జానీబేగం, శంకరమ్మ, శ్యామల, శాంతి పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గా మాత పూజలు

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే14:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తెల్ల రాళ్ళ తండా గ్రామంలోని దుర్గా మాత ఆలయంలో గురువారం మాజీ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా మాత అమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరారు. అనంతరం నిర్వాహకులు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రవీందర్, సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ నామ్యా నాయక్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుభాష్, కుమార్, పండు, సుభాన్, నాయకులు హరి, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**మిర్యాలగూడ మే 14:- (ప్రభాత సూర్య) :** భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో జల సంచాయి జన్ భగీరథ ప్రచార జాత నీటి ప్రాధాన్యత పాటల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పొదుపులో భాగంగా వర్షపు నీటిని ఒడిసిపట్టుట భూగర్భ నీటి మట్టాన్ని పెంచుట ప్రతి ఇంట ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. గుట్టలపై కందకాలు తొవ్వుట, చెరువులు, కుంటలలో పూడికల తీత తద్వారా భూగర్భ జలం పెంపొందించుట గురించి ఎంపీడీఓ శర్మ ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవుల మల్లారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ లాలు పాల్గొన్నారు.

## ఎర్ర మల్లమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆర్థిక సాయం అందజేసిన గ్రామ సర్పంచ్ ఏసి రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి..



**ఆలేరు మే 14 ప్రభాత సూర్య..:** ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఎర్ర మల్లమ్మ భ/రా పెంటయ్య పరమదించినందున వారి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన గ్రామ సర్పంచ్ ఏసి రెడ్డి మంజుల మహేందరరెడ్డి. వారితోపాటు ఉప సర్పంచ్ సాయి నాయక్, గంపల విజయ్, బైరపాక ఇసాక్, గంగాధర శ్రీనివాస్ ,మేకల భానుగౌడ్ ,నర్సింగ్, నరసింహులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి పైపు లీకేజీ సమస్య పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ మిషన్ భగీరథ మెయిన్ వాటర్ పైప్లైన్ లీకేజ్ సమస్య ఇద్దరి మధ్య ఉన్నందున ఆపరేటర్ రామకృష్ణ కు తెలియజేసి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ దగ్గర ఉండి మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు లైన్మెన్ ఆపరేటర్ రామకృష్ణ పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ మల వెంకట్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య కొలిక పొంగు రమేష్ యాదవ్ నరేష్ డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ శేషు సార్ స్మారక విద్యా సదస్సును విజయవంతం చేయండి

### డిటిఎఫ్, శేషు సార్ మిత్రమండలి

**మిర్యాలగూడ మే 14:-( ప్రభాత సూర్య):** ఈ నెల 14 న స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కామ్రేడ్ శేషు సార్ స్మారక విద్యా సదస్సు కరపత్రం డిటిఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా, శేషు సార్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశం మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే కామ్రేడ్ శేషు సార్ బాల్య దశ నుండి సామాజిక సమస్యల పట్ల స్పందిస్తూ సమాజాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకుంటూ సమ సమాజ సాకారం కావడానికి మార్క్సిజం సరైన మార్గమని తెలుసుకొని సమాజ మార్పుకు కృషిచేసిన వ్యక్తి కామ్రేడ్ శేషు సార్ అని అలాంటి వ్యక్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శేషు సార్ 29వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ బకల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నేల 17న జరిగే స్మారక సదస్సులో తెలంగాణలో విస్తరిస్తున్న మతతత్వ వాదంపై శ్రీ అంబటి నాగయ్య తెలంగాణ విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు ఏ.శ్రీనివాస్ రెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిటిఎఫ్ సామాజిక దృక్పథం అనే అంశాలపై మాట్లాడటం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యావంతులు శేషు సార్ మిత్రులు సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకులు, జిల్లా కార్యదర్శులు వై.మోహన్ రావు ఎన్ గోపి డిటిఎఫ్ సీనియర్ బాధ్యులు బిక్షమయ్య, లక్ష్మయ్య, శేషు మిత్ర మండలి సభ్యులు పి.అమృతయ్య, బీసం రామయ్య, కిరణ్మయి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య సయ్యద్ బాబా , మౌజమ్ హుస్సేన్, శర్మ, హరి పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య వారోత్సవాలు....




**ఆలేరు మే 14 ప్రభాత సూర్య...:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. రాజారాం అధ్యక్షతన విద్యా వారోత్సవాలను నిర్వహించారు. ఈ వారోత్సవానికి ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజనా బాలమణి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ జె.రాజారామ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో అన్ని సౌకర్యాలతో కూడినటువంటి వసతులు ఉన్నాయని కాబట్టి విద్యార్థులను డిగ్రీ కళాశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని కోరారు. విద్యతో పాటు సామాజిక స్పృహ పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బాలమణి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను చేరే విధంగా కళాశాలలో ఉన్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తామని అన్నారు. ప్రముఖ సామాజికవేత్త జనగామ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేర్పించి ఆ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని అందరూ వార్డు సభ్యులు సర్పంచులను ఉద్దేశించి అన్నారు. బోధన వసతులు , సౌకర్యాలు, విద్యా ప్రగతిని వివరించారు.ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు సర్పంచులు అందరూ ముక్తకంఠంతో విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో అడ్మిషన్ తీసుకోనె విధంగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం - సర్పంచ్ ప్రసన్న రాబర్ట్

**మాడుగులపల్లి, మే 14 (ప్రభాత సూర్య //ప్రతినిధి):** మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు, బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ప్రసన్న రాబర్ట్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షకీరా బేగం, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- అంకిరెడ్డి గూడెం మల్లికార్జున రైస్ మిల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...
- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ...
- ధాన్యం కాంట వేసిన వెంటనే మిల్లులకు తరలించాలి...
- ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు....
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**చౌటుప్పల్, మే 14, ప్రభాత సూర్య :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మల్లికార్జున రైస్ మిల్లును, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు.

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ...**

చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలను గురువారం జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్కెట్ యార్డ్ లో ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకొని ప్రతిరోజు తేమశాతం చెక్ చేస్తున్నారా,తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. కాంటా వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. యార్డుకు రోజు ఎన్ని లారీలు వస్తున్నాయి అవి సరిపోతున్నాయా లేదా అదనంగా అవసరం అవుతాయని అడిగారు. తూకం వేసిన ధాన్యం లారీ లేక నిల్వ ఉంచడానికి అవకాశం లేకుండా సరిపడా లారీలు పంపిస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న 21 వ వర్ధంతి,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి: ఇక్కిరి సహదేవ్,కల్లెపు అడివయ్య ..

**ఆలేరు మే 14 ప్రభాత సూర్య:** ప్రజా కంఠకులు,మాఫియా ముఠా చే హత్య చేయబడిన కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న అమరత్వానికి 21 సంవత్సరాలు నిండుతున్నప్పకి ఆయన ఆశయం,ఎత్తిన ఎర్రజెండా,పోరాట మార్గం నేటికీ సజీవంగా, చెక్కుచెదరకుండా ఉన్నదని,భవిష్యత్ తరాలకు వారి విప్లవ అశయాలు ఆదర్శంగా నిలుస్తున్నా యని,విముక్తికి మార్గాన్ని అందిస్తాయని అందుకే అమరుల ఆశయం ఎంతో ఉన్నతమైనదని అంతటి గొప్ప నాయకుని 21 వ వర్ధంతి మే 18 తేదీన ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్వహిస్తున్నా మని,కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న అమరత్వం స్ఫూర్తితో అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)మే 18 న టంగుటూరు లోనే అమరవీరులు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి,కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న స్మారక ప్రాంగణం లో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కోరారు.గురువారం నాడు టంగుటూరు లో కామ్రేడ్ ఇక్కిరి ధర్మన్న వర్ధంతి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా సహదేవ్, అడివయ్య మాట్లాడుతూ, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా మహాసభలో గతంలో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించు కోవడం జరుగుతుందని అన్నారు.రైతు.కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్,అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, జాలపు సుధాకర్ రెడ్డి, గజరాజ జహంగీర్, బండి ఎర్రప్ప, పరిమెల సత్యనారాయణ, దూడల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.







## దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలి..వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్

**ఆలేరు మే 14 ప్రభాత సూర్య:** విబిజిఆర్ఎస్ఏఎంజి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పిలుపునిచ్చారు. ఆలేరు మండలంలో గురువారం ఉపాధి కూలీలతో సమావేశమై అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను తీసుకొస్తోందని ఆరోపించారు. గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడేందుకు ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలిని రూ.800లకు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో కూలీలు గంధమల్ల కవిత ,తాండ్ర సుధాకర్ ,తాండ్ర మమత ,బాకీ మన్మాత ,గంధమల్ల మహేశ్వరి,గంధమల్ల లక్ష్మి,మౌనిక,కాండ్ర పద్మ, లావణ్య,చొప్పరి స్వప్న,ఆలకుంట నరసింహ,ఎల్లమ్మ ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన ఆంజనేయస్వామి విగ్రహ దృశ్యం

### హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**తుర్కపల్లి ,మే 14 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహాన్ని గురువారం గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గుర్తుతెలియని కొందరు క్రిమినల్ వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని వాళ్లను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .అనంతరం తుర్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై తక్యుద్దీన్ కు ఫిర్యాదు చేశారు. హిందువులు అతి పవిత్రంగా పూజించే హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.



# స్టేట్ హైవే కిష్టాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తల్లి కొడుకు మృతి




**మిర్యాలగూడ మే 14:- (ప్రభాత సూర్య ):** దామరచర్ల మండలం సాత్ తండా గ్రామానికి చెందిన మాలోతు సుజాత (40) కు కంటి పరీక్షల నిమిత్తం కొడుకు మాలోతు చంటి గురువారం ఉదయం మిర్యాలగూడకు హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ పై వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం తిరిగి వారి గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులోని అన్నపూర్ణ రైస్ మిల్లు వద్ద మధ్యాహ్నం 12.15 గంటలకు వెళ్లేసరికి నార్కెట్ పల్లి -అద్దంకి స్టేట్ హైవేపై మిర్యాలగూడ వైపు నుండి దామరచర్ల వైపుకు వెళుతున్న డీసీఎం డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ పై వెళ్తున్న సుజాత, చంటిలను వెనక నుండి టక్కరూ ఇవ్వగా ఇద్దరు మోటార్ సైకిల్ తో రోడ్డుపై పడిపోగా వారి మీద నుండి డీసీఎం వాహనం వెళ్లిపోగా మాలోతు సుజాత పొట్ట నుండి శరీర భాగాలు బయటికి వచ్చేసి అక్కడికక్కడే చనిపోగా మాలోతు చంటి తల, ఛాతిపైన ఇతర శరీర భాగాలపైన బలమైన గాయాలు కాగా వెంటనే అంబులెన్సులో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతుండగా గురువారం మధ్యాహ్నం 1.45 గంటలకు చనిపోయినాడని మాలోతు రామారావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలానికి సీఐ ప్రసాద్, ఎస్ఐ ఎం. లక్ష్మయ్యలు చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## 327 INTUC ఆధ్వర్యంలో

## నకిరేకల్ సబ్ డివిజన్ కట్టంగూర్ సెక్షన్లో మేడే ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 INTUC ఆధ్వర్యంలో నకిరేకల్ సబ్ డివిజన్ పరిధిలోని శాలిగౌరారం మరియు కట్టంగూర్ సెక్షన్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నకిరేకల్ సబ్ డివిజన్ శ్రీనివాసులు, వెంకన్న మరియు సెక్షన్ లీడర్లు లింగయ్య, రవి గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కంపెనీ జాయింట్ సెక్రెటరీ వీణ.అబ్బాస్ అలీ మరియు నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మరియు డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి మరియు డివిజన్ కార్యదర్శి పాండు విచ్చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కార్మిక లోకమంతా ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవడంలో ముందుండాలని మరియు విద్యుత్ సంస్థలో శ్రమదోపిడికి గురవుతున్న ఆర్టిజన్లకు మరియు పీస్ రేట్ కార్మికులందరికీ తగిన న్యాయం జరిగే వరకు కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులు సాధిస్తామని మరియు విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులు లేకపోవడంతో కార్మికుల పైన తీవ్ర ప్రభావం ఏర్పడి అనారోగ్యాల సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో నూతన రిక్రూట్మెంట్ ని కూడా ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లి వెంకన్న, సంజీవ, రాములు, బాల్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, వెంకట్రావు, శంకర్ రెడ్డి, వెంకట్ రావ్, వెంకటరామనర్సయ్య, రామ్మూర్తి, బుచ్చిరెడ్డి,



వెంకటేశ్వర్లు, సైదులు, గోపి, నరేందర్, రవీందర్ రెడ్డి, నవీన్, వెంకట్ రెడ్డి, ఉపేందర్,ఉమాపతి, శంకర్, శివ, వెంకన్న, రాంబాబు, వెంకన్న, మరియు స్పాట్ బిల్ రీడర్స్.తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 INTUC ఆధ్వర్యంలో నకిరేకల్ సబ్ డివిజన్ పరిధిలోని శాలిగౌరారం మరియు కట్టంగూర్ సెక్షన్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నకిరేకల్ సబ్ డివిజన్ శ్రీనివాసులు, వెంకన్న మరియు సెక్షన్ లీడర్లు లింగయ్య, రవి గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కంపెనీ జాయింట్ సెక్రెటరీ వీణ.అబ్బాస్ అలీ మరియు నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మరియు డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి మరియు డివిజన్ కార్యదర్శి పాండు విచ్చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కార్మిక లోకమంతా ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవడంలో ముందుండాలని మరియు విద్యుత్ సంస్థలో శ్రమదోపిడికి గురవుతున్న ఆర్టిజన్లకు మరియు పీస్ రేట్ కార్మికులందరికీ తగిన న్యాయం జరిగే వరకు కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులు సాధిస్తామని మరియు విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులు లేకపోవడంతో కార్మికుల పైన తీవ్ర ప్రభావం ఏర్పడి అనారోగ్యాల సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో నూతన రిక్రూట్మెంట్ ని కూడా ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లి వెంకన్న, సంజీవ, రాములు, బాల్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, వెంకట్రావు, శంకర్ రెడ్డి, వెంకట్ రావ్, వెంకటరామనర్సయ్య, రామ్మూర్తి, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, గోపి, నరేందర్, రవీందర్ రెడ్డి, నవీన్, వెంకట్ రెడ్డి, ఉపేందర్,ఉమాపతి, శంకర్, శివ, వెంకన్న, రాంబాబు, వెంకన్న, మరియు స్పాట్ బిల్ రీడర్స్.తదితరులు పాల్గొన్నారు



ఘనంగా కోడి బ్రదర్స్ జన్మదిన ఉత్సవాలు... ప్రభాత సూర్య చండూర్... స్థానిక చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న జన్మదిన ఉత్సవాన్ని స్థానిక సెంటర్లో పలువురు నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్లు వాసు, జెల్ల ధనమ్మ శ్రీనివాస్ డీలర్ వెంకటేశం ఐతరాజు మల్లేష్, పన్నాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# భార్యతో గొడవ..

## నాటు తుపాకీతో కాల్చుకుని భర్త ఆత్మహత్య

కామారెడ్డి: లింగంపేట మండలం మోతె గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. నాటు తుపాకీతో కాల్చుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మోతె గ్రామానికి చెందిన ఇంద్రజిత్ సింగ్‌కి ఓ మహిళతో కొన్నేళ్ల కిందట వివాహం అయ్యింది. కొన్నాళ్లపాటు బాగానే సాగిన వారి కాపురంలో వివాదాలు మొదలయ్యాయి. దీంతో తరచూ గొడవలు పడుతూ ఉండేవారు. గురువారం కూడా వారి మధ్య మళ్లీ వివాదం చెలరేగింది. అయితే, ఈసారి వివాదం మాటలతో ముగిసిపోలేదు. తరచూ గొడవలతో విసిగిపోయిన ఇంద్రజిత్ సింగ్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తన వద్ద ఉన్న నాటు తుపాకీ తీసుకుని భార్య ముందే కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ కొనసాగుతోందని తెలిపారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

## ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు.. మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు

హైదరాబాద్: ఇంటర్ విద్యా విధానంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పులు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ఫైనల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు.



# తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ విహెచ్ కు శుభాకాంక్షలు

**ఖమ్మం (ప్రభాత సూర్య ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వి హనుమంతరావు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో విహెచ్ సన్నిహితులు ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు మరో ఆప్త మిత్రుడు క్రికెట్ కోచ్ క్రికెట్ నిర్వాహకుడు మహమ్మద్ మతీన్ లు హైదరాబాద్ సచివాలయం లో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసించండి



**తుర్కపల్లి ,మే 14 ప్రభాతసూర్య :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని ఎంఈఓ మంజుషారాణి, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ పెసరు లింగారెడ్డి, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. పాఠశాలల బలోపేతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఎఫ్ ఆర్ ఎస్ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో అత్యధిక రోజులు హాజరైన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ తరఫున ప్రశంసా పత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, ఉపసర్పంచ్ ప్రేమలత, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల అండ



**పెబ్బేరు మే 14 ప్రభాత సూర్య:** పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో కుమ్మరి మన్నెమ్మ,గొల్ల శారదమ్మ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ప్రారంభించారు..ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందిరమ్మ కమిటీ నెంబర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు నరసింహ నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, తెరాస నాయుకులు పరుశరాముడు, మండగిరి రాముడు, నందీశ్వర్,1వ వార్డు నెంబర్లు. హర్షవర్ధన్ అప్పరాల మన్యం, వెంకటేష్,,రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఇంద్రమ్మ కమిటీ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రమ్మ పేరుతో పేద ప్రజలకు ఐదు లక్షల చొప్పున నేరుగా అకౌంట్ లో డబ్బులువేసి ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు .ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి భరతుడు. కె.పరశురాముడు కె.చంద్రమోహన్. కె.ఆంజనేయులు. కె.శివయ్య. భాస్కరు. ఉషన్న. దశరథ. వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

# 18న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

## వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్న కలెక్టర్

విజయవాడ: ఈ నెల 18న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో వైభవంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. నగరంలోని చరిత్రాత్మక బాపు మ్యూజియం కేంద్రంగా ఆ రోజున ఎన్టీఆర్ జిల్లా టూరిజం కౌన్సిల్, ఆర్కియాలజీ విభాగం, ఆంధ్రప్రదేశ్ టూరిజం, విజయవాడ ఉత్సవ కమిటీ సంయుక్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. 1887లో స్థాపించిన బాపు మ్యూజియం స్వాతంత్య్రోద్యమ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య.. మహాత్మా గాంధీకి జాతీయ పతాకాన్ని అందించిన చారిత్రక ప్రదేశంగా ఈ మ్యూజియానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 14) :** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్,గంభీరావుపేట మండల కేంద్రం,మండలంలోని మల్లారెడ్డిపేట,ముస్తాఫానగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్,లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్,కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. పరిశీలనలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డి,అధికారులు,కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

**కొలిమిగుండ్ల మే 14:** కోయిలకుంట్ల మండలంలోని లింగాల, గ్రామంలో గురువారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సోమేశ్వర స్వామి, సీతారాముల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ల నుంచి గ్రామాల్లో అనేక ఇబ్బందులు

**వారిపై చర్యలు తీసుకోవాలని సిఐ కు వినతి పత్రం**

కౌతాళం: ఇసుక టిప్పర్లతో గ్రామాల్లో టౌన్ లలో అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య, మండల కన్వీనర్ బి ఈరన్న స్థానిక పోలీస్ స్టేషన్ లో సి ఐ యుగంధర్ కు వినతి పత్రాన్ని అందించారు. మాట్లాడుతూ తుంగభద్ర నది నుంచి ప్రతి రోజు పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా ఇసుక తోలడం ద్వారా రోడ్లు , ప్రజల ఆరోగ్యం చెడిపోతుందని వారు అన్నారు .రోజుకు తుంగభద్ర నది నుంచి కౌతాళం మీదగా 15, 20 పెద్ద టిప్పర్లు తిరగడం వల్ల స్పీడ్ బ్రేకర్లు దగ్గర పాత ఇల్లు అదురుతుందని, టిప్పర్లకు ఇసుక నిండుగా పైవరకు వేసుకొని రావడం వల్ల స్పీడ్ గా వస్తూ ఇసుక రాలి ప్రజల కండ్లు లోకి పోతుంది. రోడ్డు పక్కన వ్యాపారస్తులకు ఆ టిప్పర్ల వల్ల దుమ్ము ,ధూళి చేరి తినుబండారాలలో చేరుతాయి. ప్రజలకు ఆయాసం లేని వారికి సహితం టిప్పర్ల వల్ల రోగాలు వస్తాయని, టిప్పర్ల వల్ల బాగున్న రోడ్లు సైతం పాడైపోయి ,ప్రజలు తిరగడానికి పనికి రాకుండా పోతాయని వాపోయారు. అందుకు సి ఐ స్పందిస్తూ టౌన్ లో స్పీడు గా తిరగకుండా కంట్రోల్ చేస్తామని, టిప్పర్ పై ఇసుకకు కవర్ కప్పే విధంగా చెప్తామని హామీ ఇచ్చారు.

# పత్తికొండ ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన ఓబులేసు

**ఘనంగా సన్మానించిన తుగ్గలి రెవెన్యూ అధికారులు**

**తుగ్గలి:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా గురువారం రోజున బాధ్యతలు స్వీకరించిన ఓబులేసును తుగ్గలి మండల తహసిల్దార్ రవి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఓబులేసుకు శాలువా కప్పి,పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు. తుగ్గలి మండల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆకాంక్షిస్తూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలని వారు ఆర్డిఓను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్,ఆర్.ఐ వెంకట్రాముడు,వీఆర్వోలు కాశీ రంగస్వామి, నాగేంద్ర,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

**కరీంనగర్:** కరీంనగర్ లో హోటల్ మహతి కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్య సమావేశం జరిగింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ను బలోపేతం చేయడం అలాగే రానున్న నెల రోజుల పాటు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పోతన రూప, మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



ఖమ్మం: రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయబోతున్నాం. ఖమ్మం జిల్లా పాలేరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులతో కలిసి సందర్శించి అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు అమలుపై మంత్రులు స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని తూకం వేసేటప్పుడు ఎలాంటి చిన్న పొరపాటు జరిగిన కఠిన చర్యలు తప్పవని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా లారీల సంఖ్యను పెంచి, ఎక్కడా సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

# కరీంనగర్ జ్యువెలరీ దోపిడీ మిస్టరీ వీడింది!

**కరీంనగర్ జ్యువెలరీ దోపిడీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్**

**ప్రధాన సూత్రధారి సుబోధ్ సింగ్ బీహార్ జైలు నుంచే పథకం రచించినట్లు వెల్లడి**

**ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులను గుర్తించిన పోలీసులు**

**బెంగాల్, బీహార్‌లలో నిందితులను పట్టుకున్న ప్రత్యేక బృందాలు**

**మిగిలిన వారి కోసం వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న గాలింపు**



కరీంనగర్ పట్టణంలో పట్టపగలే జరిగి సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ దోపిడీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా 'సుబోధ్ సింగ్ గ్యాంగ్'కు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులను గుర్తించామని, మిగిలిన వారి కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఈ నెల 3న జరిగిన ఈ దోపిడీలో దుండగులు జ్యువెలరీ షాపులోకి చొరబడి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు ఉద్యోగులకు బుల్లెట్ గాయాలయ్యాయి. దుండగులు 161 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాలను దోచుకెళ్లారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి సుబోధ్ సింగ్ అని, ప్రస్తుతం అతను బీహార్‌లోని పూర్నియా జైలులో ఉంటూనే ఈ మొత్తం కుట్రకు పథక రచన చేశాడని కమిషనర్ తెలిపారు. సుబోధ్ సింగ్ ముఠాకు బీహార్, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో దోపిడీలు చేసిన చరిత్ర ఉందని, ఇంత పకడ్బందీగా తెలంగాణలో దోపిడీ చేయడం ఇదే మొదటిసారని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో దోపిడీకి నాయకత్వం వహించిన పశ్చిమ బెంగాల్ వాసి రఘునాథ్ కర్మకార్‌ను, అలాగే రవిష్ కుమార్, మెహతాబ్ ఖాన్‌లను బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో ఇద్దరు షూటర్లు కాగా, మరొకరు వారికి సహాయం అందించిన వ్యక్తి. దోపిడీకి రెండు నెలల ముందే నిందితులు ఖమ్మం, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల వంటి ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి, చివరకు కరీంనగర్‌ను ఎంచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. దోపిడీ అనంతరం బైక్‌లపై ధర్మపురికి చేరుకుని, అక్కడి నుంచి మూడు బృందాలుగా విడిపోయి రైళ్లు, బస్సుల ద్వారా పరారయ్యారు. నిందితుల నుంచి రూ. 51,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున పరారీలో ఉన్న నిందితుల వివరాలు వెల్లడించలేమని కమిషనర్ తెలిపారు. మిగిలిన వారిని పట్టుకునేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని, అలాగే జైలులో ఉన్న సుబోధ్ సింగ్‌ను విచారించేందుకు కోర్టు అనుమతి కోరతామని ఆయన వివరించారు.

# వైసీపీ హయాంలో జనాల కష్టాలను పట్టించుకోలేదు: కేంద్ర మంత్రి పెమ్మసాని

**మినీ మహానాడులో పెమ్మసాని కీలక వ్యాఖ్యలు**

**వైసీపీ హయాంలో ప్రజా వ్యతిరేకత పెరిగిందని వ్యాఖ్య**

**గుంటూరును అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ**



గుంటూరు వేదికగా జరిగిన టీడీపీ మినీ మహానాడులో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక సంస్కృతి పెరిగిందని, జనం ఎదుర్కొంటున్న కష్టాలను ఆ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి హృదయ స్పందన నుంచి పుట్టిన పార్టీ అని అభివర్ణించిన పెమ్మసాని, గత 40 ఏళ్లుగా చంద్రబాబు అత్యంత నిబద్ధతతో పార్టీని నడిపిస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే ప్రతి కార్యకర్తకూ పార్టీలో సముచిత గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా గుంటూరు అభివృద్ధిపై పెమ్మసాని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ అధికారాన్ని నిలబెట్టుకుంటే, గుంటూరు నగరాన్ని అమెరికా తరహాలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కార్యకర్తలు ఆర్థికంగా స్థిరపడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

**స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత • స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ**



మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# ఏపీ కేబినెట్‌లో పొదుపు విప్లవం.. ఎస్కార్ట్ లేకుండా ఒకే వాహనంలో మంత్రులు

**ఆర్భాటాలను పక్కన పెట్టిన ఏపీ మంత్రులు**

**లోకేశ్ ఏర్పాటు చేసిన విందుకు కాన్వాయ్ లేకుండా ఒకే వాహనంలో వచ్చిన మంత్రులు**

**రెండు వాహనాలతో సీఎం క్యాంపు కార్యాలయానికి మంత్రి నారాయణ**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 'పొదుపు మంత్రం' అమలవుతున్న తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ, ఏపీ మంత్రులు తమ విలాసాలను పక్కనపెట్టి సామాన్యుల తరహాలో పొదుపు చర్యలు చేపట్టడం ఒక గొప్ప ముందడుగు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఇప్పటికే తమ భద్రత, కాన్వాయ్ విషయంలో పొదుపు పాటిస్తుండగా... ఇతర మంత్రులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఈ ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ వాహనాలను పక్కనపెట్టి, కేవలం ఒక్కో వాహనంలోనే సీఎం కార్యాలయానికి చేరుకున్నారు. గతంలో మంత్రి నారాయణ కాన్వాయ్‌లో తన సొంత వాహనంతో పాటు మరో నాలుగు వాహనాలు ఉండేవి. ఇప్పుడు ఆ కాన్వాయ్‌లో ఏకంగా 50 శాతం తగ్గించుకుంటూ నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం రెండు వాహనాలతోనే ఆయన నేడు సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు.

# ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లకు కొత్త రూల్.. ఇకపై ఆ పరీక్ష పాసవ్వాల్సిందే!

- ఏపీలో టీచర్ల ప్రమోషన్లకు టెట్ అర్హత తప్పనిసరి
- సుప్రీంకోర్టు ఆదేశాలతో పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు
- సీనియారిటీ జాబితాలో చేర్చనున్నటెట్ మార్కుల వివరాలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఫిన్లాండ్ విద్యా పర్యటన అవకాశం

ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రోత్సహించే దిశగా వారిని ఫిన్లాండ్ పర్యటనకు పంపాలని నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన తాజా ఆదేశాల ప్రకారం, ఇకపై స్కూల్ అసిస్టెంట్, గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అర్హతను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) నిబంధనలు, గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 1 నుంచి 8వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు సర్వీసులో ఎప్పుడు చేరినప్పటికీ, ప్రమోషన్ సమయంలో టెట్ అర్హత సాధించి ఉండాల్సిందే. ఈ నిబంధన అమలు కోసం స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల సీనియారిటీ జాబితాలో టెట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చనున్నారు. ఇందులో ఉపాధ్యాయుడు ఏపీటెట్ లేదా సీటెట్‌లో అర్హత సాధించారా లేదా, ఏ పేపర్‌లో అర్హత పొందారు, సాధించిన మార్కులు, సబ్జెక్టు, మాధ్యమం వంటి వివరాలను నమోదు చేస్తారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు గతేడాది టెట్ రాసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.

## ఎడిటోరియల్



**దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి.**

ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా

పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

# బాటిల్ వాటర్ మీరు తాగుతున్నది నీళ్ళా లేక విషమా?




**నేటి ఆధునిక సమాజంలో "శుద్ధమైన నీళ్ళు" అనే పేరుతో ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీళ్ళు అమ్మడం ఒక కోట్లాది రూపాయల వ్యాపారంగా మారిపోయింది. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, హోటళ్ళు, సినిమా హాళ్ళు, ఆసుపత్రులు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీళ్ళు అమ్ముతున్నారు. Bisleri, Kinley, Aquafina, Bailey, Rail Neer వంటి పెద్ద కంపెనీలు రోజుకు కోట్లాది బాటిల్స్ విక్రయిస్తున్నాయి. ప్రజలు నమ్మకంగా ఈ నీళ్ళు తాగుతున్నారు కానీ ఈ ప్లాస్టిక్ బాటిల్స్ నిజంగా మన ఆరోగ్యానికి సురక్షితంగా ఉన్నాయా? ఇదే ప్రశ్న ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలను, వైద్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.**

భారతదేశంలో బాటిల్డ్ వాటర్ మార్కెట్ విలువ ప్రస్తుతం 20,000 కోట్లకు పైగా ఉంది. ఈ భారీ వ్యాపారం వెనుక దాగి ఉన్న అసలు నిజం ఏమిటంటే, మనం తాగే నీటితో పాటు కొన్ని ప్రమాదకరమైన రసాయనాలను కూడా పొట్టలోకి పంపుకుంటున్నాము. ప్లాస్టిక్ బాటిల్స్ తయారు చేయడానికి ఉపయోగించే ముఖ్య పదార్థం పాలిథిలిన్ టెరెఫ్తలేట్ (PET). ఈ పదార్థం తయారీ సమయంలో మరియు బాటిల్ తయారీ ప్రక్రియలో అనేక రసాయనాలను ఉపయోగిస్తారు. వాటిలో అత్యంత ప్రమాదకరమైనవి BPA (Bisphenol A), Phthalates, మరియు Antimony వంటివి. ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిన ప్రధాన సమస్య "లీచింగ్" (హామఝఎష్ట్రఱఅస్త్ర). ప్లాస్టిక్ బాటిల్స్ ఎక్కువ కాలం నిల్వ ఉంచినప్పుడు, లేదా ముఖ్యంగా ఎండలో వేడెక్కినప్పుడు (ఉదాహరణకు, సరుకులు రవాణా చేసే ట్రక్కుల్లో లేదా షాపుల ముందు ఎండలో పడేసి ఉంచినప్పుడు), ప్లాస్టిక్‌లోని రసాయనాలు నీటిలో కలిసిపోతాయి. ఒక సాధారణ వినియోగదారుడు బాటిల్ కొనే సమయానికి, ఆ బాటిల్ ఎన్ని రోజులు, ఎటువంటి ఉష్ణోగ్రతలో ఉందో తెలియదు. వేడి పెరిగే కొద్దీ, ఈ రసాయనాలు విడుదలయ్యే రేటు రెట్టింపు అవుతుంది. అంతర్జాతీయ ఆరోగ్య పరిశోధకులు ఇలా హెచ్చరిస్తున్నారు. ఒక ప్లాస్టిక్ బాటిల్ మీ చేతిలో ఉన్నప్పుడు, అది కేవలం నీళ్ళను మాత్రమే కలిగి ఉండదు వందల రసాయనాలు, సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు అందులో కలిసిపోయి మీ పొట్టలోకి ప్రయాణిసు న్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) 2019లో నిర్వహించిన ఒక సంచలనాత్మక పరిశోధన ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ప్రపంచవ్యాప్తంగా పరీక్షించిన 11 ప్రముఖ బ్రాండ్ల వాటర్ బాటిల్స్‌లో 93% లో మైక్రోప్లాస్టిక్ కణాలు కనుగొనబడ్డాయి. మైక్రోప్లాస్టిక్స్ అంటే ప్లాస్టిక్ యొక్క అతి సూక్ష్మమైన కణాలు (5 మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం కలిగినవి). ఇవి కంటికి కనిపించవు, కానీ మన జీర్ణవ్యవస్థ ద్వారా రక్తంలోకి, ఊపిరితిత్తుల్లోకి, మరియు శరీరంలోని ఇతర అవయవాల్లోకి ప్రవేశిస్తాయి. ఇప్పటికే తల్లిపాలలో, మానవ రక్తంలో, మరియు ప్లాసెంటాలో కూడా ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు కనుగొనబడ్డాయి. వీటి వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రభావాలు, అంటే కేన్సర్, రోగనిరోధక శక్తి తగ్గడం, మరియు వంధ్యత్వ సమస్యలు అన్నీ అత్యంత ప్రమాదకరమైనవి. ప్లాస్టిక్ బాటిల్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలు కేవలం ఊహలు కావు, ఇవి శాస్త్రీయంగా నిరూపితమైన నిజాలు. హార్మోన్ల అసమతుల్యత దీూూ వంటి రసాయనాలు శరీరంలో ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్ల పనితీరును అడ్డుకుంటాయి. ఇది మహిళల్లో స్తన్యం, పునరుత్పత్తి సమస్యలకు, పురుషులలో సంతానలేమికి కారణం కావచ్చు.ూఅ్‌ఱఎశీఅవ విషప్రభావం ఈ రసాయనం దీర్ఘకాలంలో కాలేయ వ్యాధులకు, మరియు చర్మ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు. పిల్లల ఎదుగుదల దశలో ఈ రసాయనాలు వారి శరీరంలోకి వెళ్లడం వల్ల మెదడు మరియు శారీరక అభివృద్ధి దెబ్బతినే ప్రమాదం ఉంది. Phthalates వంటి రసాయనాలు థైరాయిడ్ గ్రంధి పనితీరును మందగించేలా చేస్తాయి. ప్రముఖ కంపెనీలు తమ ఉత్పత్తులను "100% శుద్ధం", ఆరోగ్యకరం అని పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తున్నాయి. కానీ వాస్తవం ఏమిటంటే ఈ కంపెనీలు BPA-Free అని ప్రచారం చేసుకుంటున్నా, ఆ స్థానంలో దీూూ (Bisphenol S), BPF వంటి ఇతర రసాయనాలను ఉపయోగిస్తున్నాయి. తాజా అధ్యయనాలు ఇవి కూడా దీూూ తో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ హానికరమని వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, చాలా బాటిల్స్ మీద "ఖంవ ఖఅవ ఎష్త్రతీశీ" అని రాసి ఉంటుంది. కానీ ఈ బాటిల్స్‌ను ఎన్నిసార్లు వాడవచ్చు, అసలు ఎందుకు వాడకూడదు అన్న స్పష్టమైన హెచ్చరికలు వినియోగదారులకు అందడం లేదు. హైదరాబాద్‌కు చెందిన పర్యావరణ ఆరోగ్య నిపుణుడు డాక్టర్ రమేశ్ కుమార్ చెబుతున్నట్లుగా,ఒక PET ప్లాస్టిక్ బాటిల్ ఒకసారి మాత్రమే వాడాలని నిర్ణయించబడింది. అదే బాటిల్‌ను మళ్ళీ వాడినప్పుడు, దాని లోపలి గోడలు పాడవడం వల్ల రసాయనాలు వేగంగా నీళ్ళలో కలిసిపోతాయి. ఈ విషయం తెలిసినా, కంపెనీలు స్పష్టంగా పేర్కొనడం లేదు ఇది నిజంగా ఒక నేరపూరిత నిర్లక్ష్యం. ప్లాస్టిక్ బాటిల్స్ కేవలం మన ఆరోగ్యాన్నే కాదు, భూమిని కూడా నాశనం చేస్తున్నాయి. గణాంకాల ప్రకారం, ప్రతి సంవత్సరం ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల సుమారు 5,00,000 కంటే ఎక్కువ జీవులు (సముద్ర మరియు భూచర జీవులు) మరణిస్తున్నాయి. ఒక ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలిసిపోవడానికి 400 నుండి 1000 సంవత్సరాలు పడుతుంది. సముద్రాల్లో పేరుకుపోతున్న ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు చేపల ద్వారా మళ్ళీ మన ప్లేట్లలోకి ఆహారంగా వస్తున్నాయి అంటే మనం పరోక్షంగా ప్లాస్టిక్ తింటున్నాము! భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (FSSAI) కొన్ని నిబంధనలు రూపొందించినా, వాటి అమలులో చాలా లోపాలు ఉన్నాయి. బాటిల్ లేబుల్‌పై తయారీ తేదీని చాలా చిన్న అక్షరాలతో ముద్రించడం వల్ల సామాన్యులకు అది సరిగ్గా అర్థం కాదు. ముఖ్యంగా, ఎండలో ఎందుకు ఉంచకూడదు? మళ్ళీ ఎందుకు వాడకూడదు? వంటి హెచ్చరికలు తప్పనిసరి చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. యూరప్, అమెరికాలోని కొన్ని దేశాల్లో సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం మొదలైంది, కానీ 140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఇంకా బాటిల్స్ అమ్మకాలపై కఠినమైన ఆంక్షలు లేవు. మనం ప్లాస్టిక్ బాటిల్స్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయడం లేదా కనిష్ఠం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేయవచ్చు,ఎక్కడికి వెళ్లినా స్టీల్ లేదా గాజు సీసాను వెంట ఉంచుకోండి. ఇవి ఆరోగ్యకరం, పర్యావరణ హితం. దుకాణాల్లో ఎండకు పెట్టి ఉన్న ప్లాస్టిక్ బాటిల్ నీళ్లను ఎప్పుడూ కొనకండి. ఆ నీళ్లలో విషతుల్యమైన రసాయనాలు విడుదలయ్యే అవకాశం అత్యధికం. ఒకసారి వాడిన ప్లాస్టిక్ బాటిల్‌ను మళ్ళీ మళ్ళీ నీళ్లు నింపుకోవడానికి వాడకండి. ఇది వ్యాధులను కొనితెచ్చుకోవడమే. స్కూలుకు వెళ్ళే పిల్లలకు ప్లాస్టిక్ బాటిల్స్ ఇవ్వకండి. వారి చిన్న వయసులో ఈ రసాయనాలు వారి శరీరంలో తీవ్రమైన హార్మోన్ల సమస్యలను సృష్టిస్తాయి. ఈ విషయాన్ని మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు చెప్పండి. అవగాహనే మనకున్న అతి పెద్ద ఆయుధం. మన పూర్వీకులు రాగి, వెండి, మరియు మట్టి పాత్రల్లో నీళు ళ తాగేవారు. ఆ సంప్రదాయాన్ని తిరిగి గౌరవించి, ఆధునిక స్టీల్ బాటిళ్లను అలవాటు చేసుకోవడమే మనం ఆరోగ్యంగా ఉండటానికి ఉన్న ఏకైక మార్గం. ఇప్పటికైనా మేల్కొనండి! మీ నిర్ణయమే రేపటి ఆరోగ్యానికి నిదర్శనం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# నీటికి కటకట...



మానేరు జలాశయం.. కరీంనగర్, వరంగల్ జిల్లాలకు వరప్రదాయిని. ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తోంది. కానీ ఇప్పుడు అదే జలాశయం కరీంనగర్‌వాసులకు డంప్‌యార్డుగా మారుతోంది. ట్రాక్టర్లతో చెత్త, మట్టి, కూల్చిన ఇండ్ల డేబ్రిటస్‌తో నింపేస్తున్నారు. వర్షాల సమయంలో ఈ వేస్ట్ నీటిలో కలిసిపోయి చేపలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. మరోవైపు పెరుగుతున్న మట్టి దిబ్బలతో జలాశయం నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. ఇది కేవలం పర్యావరణ ప్రమాదమే కాదు, నగరం తాగు, సాగు నీటికి సంబంధించిన పెద్ద సమస్య. మానేరు రిజర్వాయర్‌కు కరీంనగర్ మాత్రమే కాదు, ఉమ్మడి వరంగల్, సూర్యాపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల రైతుల జీవనమే ఆధారపడి ఉంది. కానీ ఇటీవల కాలంలో నగరం అంతటి నుంచి తీసుకొచ్చే వేస్ట్ మట్టి, కూల్చిన భవనాల ధ్వంసాలు రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోతున్నాయి. వీటిని డ్యాం లోపలికి పోస్తే వర్షాలు పడగానే నీటిలో కలిసిపోయి అధోభాగంలో మట్టి పొరలు ఏర్పడుతున్నాయి. దీని ఫలితంగా నీటి నిల్వ కెపాసిటీ క్రమంగా పడిపోతోంది. దిగువ మానేరు డ్యామ్ మొత్తం నీటి నిల్వ సామర్థ్యం సుమారు 24 టీఎంసీలుగా ఉండగా, గత కొంత కాలంగా అది సగానికి పడిపోయే స్థితికి చేరుకుంటోంది. డెడ్ స్టోరేజీ కనీస స్థాయికి నీరు పడిపోతే తాగునీటి సమస్య మొదలవుతుంది. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో నీటి మట్టం 6--7 టీఎంసీల మట్టికి పడిపోయి, నగరంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డంపింగ్ వల్ల ఏర్పడే అవక్షేపాలు ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది. మానేరు తీరంలోని నిత్యం డజన్ల కొద్దీ లారీల చెత్త తీసుకురావడం, డంప్ చేయడం జరుగుతోంది. చెత్తను కాల్చడం కూడా జరుగుతుండడంతో స్థానికులకు దట్టమైన పొగ, ఊపిరితిత్తుల సంబంధమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్లాస్టిక్, కెమికల్ వేస్ట్ వర్షపు నీటిలో కలిసి డ్యాం జలాలను కలుషితం చేసే అవకాశం ఉంది. ఇది కేవలం పర్యావరణ దుష్ప్రభావమే కాకుండా, తాగునీటి నాణ్యతపై నిశితమైన ప్రమాదాన్ని కూడా సృష్టిస్తుంది. స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఈ డంపింగ్ ప్రాక్టీసుపై పూర్తి స్థాయి నిర్వహణ, ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఇంకా పనిబడటం లేదని విమర్శలు వస్తున్నాయి. నగరం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడానికి సరైన డంపింగ్ యార్డ్, రీసైక్లింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయకుండా మానేరు ప్రాంతాన్ని "సులభ పరిష్కారం" లాగా ఉపయోగించడం పెద్ద విధాన లోపంగా కనిపిస్తోంది. ప్రజలు మాత్రం ప్రాణంగా భావించిన జలాశయం మట్టి గుట్టల కింద మునిగిపోకూడదని పటిష్టంగా డిమాండ్ చేస్తున్నారు. మానేరు రిజర్వాయర్‌ను కాపాడుకోవాలంటే ముందుగా దాని పరిసర ప్రాంతాల్లో చెత్త, మట్టి డంపింగ్‌ను నిషేధించాలి. నగర వ్యర్థాలను ఒక అనుమతితో కూడిన డంపింగ్ యార్డ్‌లో నిర్వహించడానికి స్థిరమైన ప్రణాళిక అవసరం. ఇప్పటికే ప్రారంభించిన బయోమైనింగ్, రీసైక్లింగ్ ప్రాజెక్టులతో పరిస్థితి మెరుగుపడుతుంది.



# పసిడి, వెండి రివర్స్‌గేర్

న్యూఢిల్లీ: అమెరికా--ఇరాన్ మధ్య యుద్ధానికి రెండు వారాల విరామంపై అంగీకారంతో ర్యాలీ చేసిన పసిడి, వెండి ఒక్క రోజు తిరగకుండానే గురువారం అమ్మకాల ఒత్తిడికి నష్టపోయాయి. కాల్పుల విరమణకు విరుద్ధంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిందంటూ, ఒప్పందం నుంచి తప్పుకుంటామని ఇరాన్ చేసిన హెచ్చరికలు, హర్మ్యూజ్‌ను మూసేసిందన్న వార్తలతో ముడి చమురు ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. ఈ ప్రభావంతో ఢిల్లీ మార్కెట్లో వెండి కిలోకి ఏకంగా రూ.7,800 నష్టపోయి రూ.2.43 లక్షలకు దిగొచి?చంది. అటు బంగారం 10 గ్రాములకు రూ.1,500 తగ్గి రూ.1,54,900 స్థాయికి పరిమితమైంది. 'పశి?చమాసియాలో కాల్పుల విరమణపై ఏర్పడ్డ సందేహాలతో బంగారం, వెండి ముందటి రోజు లాభపడిన స్థాయిలో నష్టపోయాయి. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంపై అనిశి?చతులు నెలకొనడం, ట్యాంకర్లు నిలిచిపోయాయన్న సమాచారం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపించింది. దీంతో ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న ఆందోళనలు తిరిగి నెలకొన్నాయి' అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయంగా చూస్తే కామెక్స్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 12 డాలర్లు పెరిగి 4,789 డాలర్ల వద్ద ఉంటే, వెండి 0.74 డాలర్ల నష్టంతో 74.83 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

## ఒక వైపు 30వేల లేఆఫ్స్..
## మరోవైపు రూ.270 కోట్ల ఆఫర్!



ప్రముఖ టెక్ దిగ్గజం 'ఒరాకిల్' ఇటీవల ప్రపంచవ్యాప్తంగా సుమారు 30,000 మంది ఉద్యోగులను తొలగించి వార్తల్లో నిలిచింది. ఇలాంటి సమయంలో కంపెనీ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ (జఖీూ)గా హిలరీ మ్యాక్సన్‌ను భారీ వేతనంతో నియమించింది. సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం సర్వత్రా చర్చకు దారితీసింది. ఒరాకిల్ కొత్త సీఎఫ్ఓ హిలరీ మ్యాక్సన్‌కు కంపెనీ 9,50,000 డాలర్ల జీతం ఇవ్వనుంది. అదనంగా పనితీరు ఆధారంగా 2.5 మిలియన్ డాలర్ల వరకు బోనస్ పొందే అవకాశం ఉంది. అంతేకాకుండా 26 మిలియన్ డాలర్ల విలువైన ఈక్విటీ (షేర్లు) కూడా సంస్థ అందిస్తుంది. వీటిలో 80 శాతం సమయానికి అనుసంధానమైనవి కాగా, 20 శాతం పనితీరుపై ఆధారపడి ఉంటాయి.మ్యాక్సన్ తన ఈక్విటీని పూర్తిగా స్టాక్ ఆప్షన్ల రూపంలో లేదా స్టాక్ ఆప్షన్లు, రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్ల రూపంలో తీసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా కంపెనీ ఆమెకు 2,50,000 విలువైన రీలోకేషన్ అలవెన్స్ కూడా అందిస్తోంది. ఇవన్నీ కలిగి ఆమె మొత్తం ప్యాకేజీ సుమారు 29.7 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.273 కోట్లు) చేరుకుంటుంది.హిలరీ మ్యాక్సన్ ఒరాకిల్‌లో చేరడానికి ముందు.. ష్నైడర్ ఎలక్ట్రిక్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఎఫ్ఓగా పనిచేశారు. అంతే కాకుండా ఆమె ఏఈఎస్ కార్పొరేషన్‌లో 12 సంవత్సరాలు పాటు ఫైనాన్స్, స్ట్రాటజీ మొదలైన విభాగాల్లో పాటు కీలక బాధ్యతలు నిర్వహించారు.

**కంపెనీ భారీ లేఆఫ్స్**

ఇటీవల ఒరాకిల్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 30,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఈ భారీ లేఆఫ్ ప్రభావం భారతదేశంలో సుమారు 12,000 మంది ఉద్యోగులపై పడింది. కంపెనీ ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం.. కంపెనీ నిర్మాణ మార్పులు, ఖర్చు తగ్గింపు చర్యలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని తెలుస్తోంది. ఈ కోతలు ఒరాకిల్ హెల్త్, సేల్స్, క్లౌడ్, కస్టమర్ సక్సెస్, నెట్‌సూట్‌లోని సిబ్బందిని ప్రభావితం చేసినట్లు సమాచారం.

## డిస్నీలో లేఆఫ్స్?


### 1,000 మంది ఉద్యోగులపై వేటు

ప్రపంచ వినోద రంగ దిగ్గజం 'వాల్ట్ డిస్నీ' తన ఖర్చులను తగ్గించుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా రాబోయే కొద్ది వారాల్లో సుమారు 1,000 మంది ఉద్యోగులను తొలగించాలని కంపెనీ యోచిస్తోంది. ప్రధానంగా కంపెనీలోని మార్కెటింగ్ విభాగంపై ఈ ప్రభావం అధికంగా ఉండనుందని వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది.డిస్నీలో జరుగుతున్న ఈ తాజా పరిణామాలు సంస్థ అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగమని తెలుస్తోంది. కొత్తగా నియమితులైన చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ (సీఎంఓ) అసద్ అయాజ్ కంపెనీ మార్కెటింగ్ గ్రూపును ఏకీకృతం చేసే పనిలో ఉన్నారు. 'ప్రాజెక్ట్ ఇమాజిన్' అనే రహస్య కోడ్ పేరుతో వ్యయ నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. జనవరిలో బాధ్యతలు చేపట్టిన అయాజ్ సంస్థలోని అన్ని మార్కెటింగ్ కార్యకలాపాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని భావిస్తున్నారు.కొత్త చేపట్టబోయే లేఆఫ్స్ డిస్నీ మొత్తం శ్రామిక శక్తిలో 1 శాతం కంటే తక్కువే. 2025 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి డిస్నీలో సుమారు 2,31,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జోష్ డి అమారో డిస్నీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా బాధ్యతలు స్వీకరించక ముందే ఈ ఉద్యోగాల తగ్గింపు ప్రణాళికలు సిద్ధమైనట్లు సమాచారం.

# సవాళ్లున్నా.. భారత్ భేష్

## 2026--27 వృద్ధి అంచనాలు 6.6 శాతానికి అప్

న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ప్రతికూల పవనాలను తట్టుకునేలా భారత్ పటిష్టమైన స్థితిలోనే ఉందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. భారీ స్థాయిలో విదేశీ మారక నిల్వలు, తక్కువ స్థాయి ద్రవ్యోల్బణం, మరింతగా వ్యయం చేయగలిగే సామర్థ్యాల వల్ల గ్లోబల్ ఇంధన షాక్‌లను ఎదుర్కొనగలదని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026--27) వృద్ధి అంచనాలను 6.6 శాతానికి పెంచినట్లు పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం వాణిజ్య సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొన్న భారత్, ప్రస్తుతం పశ్చిమాసియా సంక్షోభంలోకి పటిష్టమైన స్థితిలోనే అడుగుపెట్టిందని వరల్డ్ బ్యాంక్ రీజనల్ ప్రాక్టీస్ డైరెక్టర్ (దక్షిణాసియా) సెబాస్టియన్ ఎకార్ట్ తెలిపారు. యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం కుదుర్చుకోవడంతో పాటు సానుకూల పాలసీలు మొదలైన అంశాలు భారత్ అధిక వృద్ధి సాధించేందుకు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. 'అంతర్జాతీయంగా ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, మిగతా వర్ధమాన మార్కెట్లతో పోలిస్తే భారత్‌తో పాటు ప్రాంతీయంగా మిగతా దేశాలు పటిష్టమైన వృద్ధి సాధించగలవని భావిస్తున్నాం' అని వివరించారు. 2025 ఆర్థిక సంవత్సరంలో 7.1 శాతంగా ఉన్న భారత్ వృద్ధి 2026 ఆర్థిక సంవత్సరంలో 7.6 శాతానికి చేరింది. దేశీయంగా డిమాండ్ పటిష్టంగా ఉండటం, ఎగుమతులు మెరుగ్గా నమోదు కావడం



ఇందుకు తోడ్పడ్డాయి. ఈ ఆర్థిక సంవత్సరపు అంచనాలు అంతకన్నా తక్కువగా 6.6 శాతంగానే ఉన్నప్పటికీ, జనవరిలో వరల్డ్ బ్యాంక్ విడుదల చేసిన నివేదికలో పేర్కొన్న 6.5 శాతం కన్నా కొంత ఎక్కువే కావడం గమనార్హం.

**వేగవంతమైన వృద్ధి..:** ఎగుమతులపై అత్యధిక టారిఫ్‌లను ఎదుర్కొన్నప్పటికీ గతేడాది భారత్ అత్యంత వేగవంతంగా వృద్ధి చెందిన ఎకానమీగా నిల్చిందని ఇండియాకి సంబంధించి వరల్డ్ బ్యాంక్ లీడ్ ఎకానమిస్ట్ ఆరిలియెన్ క్రూస్ తెలిపారు. ఆదాయ పన్ను కోతలు, జీఎస్‌టీ రేట్ల తగ్గింపులాంటివి దేశీ వినియోగం పెంచడానికి దోహదపడ్డాయన్నారు. ఇంధన సంక్షోభాన్ని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొందని, అయితే రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో రిస్క్ లు తలెత్తే అవకాశం ఉన్నందున వృద్ధిపై ప్రభావం పడొచ్చని క్రూస్ పేర్కొన్నారు.



## ఏడాదిలో రెండోసారి..
## మరోమారు పెరిగిన ధరలు!

ఇతర వాహన తయారీ సంస్థల మాదిరిగానే.. హ్యుందాయ్ కంపెనీ కూడా తన మొత్తం మోడల్ లైనప్‌లో ధరల అప్డేట్ ప్రకటించింది. 2026 మే 1 నుంచి కొత్త ధరలు (1 శాతం పెరుగుదలతో) అమల్లోకి రానున్నాయి. ఈ విషయాన్ని కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ధృవీకరించింది. హ్యుందాయ్ ప్రకారం.. పెరుగుతున్న ముడిసరుకుల ఖర్చుల కారణంగా ధరలను పెంచడం జరిగిందని తెలుస్తోంది. అయితే వినియోగదారులను అధిక ప్రభావం పడకుండా.. ఖర్చులలోని హెచ్చుతగ్గులను తామే భరించడానికి ప్రయత్నించినప్పటికీ, ఖర్చులు నిరంతరం పెరుగుతుండటంతో, ఆ భారాన్ని కొంతమేరకు స్వల్ప ధర పెంపు ద్వారా వినియోగదారులపై మోపవలసి వచ్చిందని కంపెనీ తెలిపింది.ఏ మోడల్ ధర ఎంత పెరుగుతుంది అనే విషయం కంపెనీ వెల్లడించలేదు. కొత్త ధరలు త్వరలోనే వెల్లడవుతాయి. కాగా హ్యుందాయ్ కంపెనీ వాహనాల ధరలను పెంచడం 2026లో రెండవసారి. గత జనవరిలో.. తన అన్ని మోడళ్లపై 0.6 శాతం వరకు ధరలను పెంచింది. ఇటీవలే.. మార్చిలో ప్రారంభ ధర ముగిసిన తర్వాత, కంపెనీ హ్యుందాయ్ వెన్యూ ధరను రూ. 20,000 మేర సవరించింది.

## కొత్త లుక్‌లో టైగన్ ఫేస్‌లిఫ్ట్: డిజైన్, ఫీచర్స్ ఇలా..





ఫోక్స్‌వ్యాగన్ కంపెనీ భారత మార్కెట్లో ఎట్టకేలకు టైగన్ ఫేస్‌లిఫ్ట్ ఆవిష్కరించింది. ఇది అప్డేటెడ్ డిజైన్, ఫీచర్స్ పొందుతుంది. ఈ లేటేస్ట్ కారుకు సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. 2021లో దేశీయ విఫణిలో లాంచ్ అయిన టైగన్.. దాదాపు ఐదేళ్లకు ఫేస్‌లిఫ్ట్ రూపంలో అడుగుపెట్టింది. ఈ ఎస్‌యూవీలోని కొత్త హెడ్‌లైట్స్.. ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్లతో అనుసంధానం అయింది. గ్రిల్ డిజైన్ కూడా అప్‌డేట్ అయింది. వెనుక భాగంలో టెయిల్‌లైట్లు, నలుపు రంగులో ఉన్న టైగన్ లోగో పొందుతుంది. అల్లాయ్ వీల్స్‌కు కూడా ఒక కొత్త డిజైన్ ఉంది.కొత్త టైగన్ అవకాడో పెర్ల్, స్టీల్ గ్రే రంగులలో లభిస్తుంది. దీంతో మొత్తం 9 రంగుల ఎంపికలు అందుబాటులోకి వచ్చింది. ఇది 10.09-అంగుళాల ఇన్ఫోటైన్‌మెం ట్ సిస్టమ్ పొందుతుంది. ఇది 15 విభిన్న అప్లికేషన్‌లను ఉపయోగించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. అంతే కాకుండా.. ఇందులో కొత్త 9 ఇంచెస్ డిజిటల్ డ్రైవర్ క్లస్టర్ కూడా ఉంది, ఇది మీకు టర్న్ బై టర్న్ నావిగేషన్‌ను కూడా అందిస్తుంది.వోక్స్‌వ్యాగన్ టైగన్ ఫేస్‌లిఫ్ట్ 'హలో వోక్స్‌వ్యాగన్' వాయిస్ అసిస్ట్‌ను కూడా పొందుతుంది, ఇది ఏసీ కంట్రోల్స్, మ్యూజిక్ మరియు మరిన్ని ప్రాథమిక ఫంక్షన్‌లను నియంత్రించడంలో మీకు సహాయపడుతుంది. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, మల్టీ-కొలిజన్ బ్రేక్‌లు వంటి సేఫ్టీ ఫీచర్స్ కూడా ఉన్నాయి. కాగా ఈ ఎస్‌యూవీ ధరలు తెలియాల్సి ఉంది.పనితీరు పరంగా చూస్తే.. కొత్త వోక్స్‌వ్యాగన్ టైగన్ 114 హార్స్ పవర్, 178 న్యూటన్ మీటర్ టార్క్ ఉత్పత్తి చేసే 1.0-లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లభిస్తుంది. మునుపటి 6-స్పీడ్ ఆటోమేటిక్ ఆప్షన్ స్థానంలో కొత్త 8-స్పీడ్ ఆటోమేటిక్‌ను చేర్చారు. 147 హార్స్ పవర్, 250 ఎన్ఎమ్ టార్క్ అందించే 1.5-లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్ కూడా ఈ తాజా మోడల్‌లో అందుబాటులో ఉంది.

## ఎగుమతులు డీలా.. గల్ఫ్ సంక్షోభం దెబ్బకు 2-3% పడిపోవచ్చు

### భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య అంచనా

లుథియానా, : దేశీయ వస్తూత్పత్తి ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 2-3 శాతం క్షీణించవచ్చని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) అంచనా వేస్తున్నది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు ఇందుకు కారణమని ఎఫ్ఐఈవో అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గత నెల మార్చి ఎగుమతుల్లో 7-8 శాతం పతనం చూసే వీలుందన్నారు. ఈ నెల 15న కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ 2025-26కు సంబంధించి దేశీయ ఎగుమతి-దిగుమతి గణాంకాలను వెల్లడించనున్న నేపథ్యంలో ఎఫ్ఐఈవో అంచనాలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేయడంతో యుద్ధం మొదలైన విషయం తెలిసిందే.అప్పట్నుంచి గల్ఫ్ దేశాలకు ఎగుమతుల్లో అంతరాయం కలుగుతున్నది. అంతేగాక నౌకలు, విమానాల్లో సరుకు రవాణా ఖర్చులు పెరుగడం, బీమా ఖరీదెక్కడం జరిగిపోయాయి. కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేయడం.. సముద్ర రవాణాకు ఇబ్బందుల్ని తెచ్చిపెట్టింది. అలాగే




అమెరికా-ఇజ్రాయెల్‌కు అండగా ఉంటున్నారని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులకు దిగడంతో ఆయా దేశాలు తమ గగనతలాలపై ఆంక్షల్ని తీసుకురావడం.. విమానాల్లో సరుకు రవాణా వ్యయాన్ని పెంచేసింది. ఇక దేశీయ ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా, మెజారిటీ వాటా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్ తదితర దేశాలదే. అయితే ఈ దేశాల్లోని ముడి చమురు, సహజ వాయువు ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులను ప్రయోగిస్తుండటంతో ఉత్పత్తి ఆగిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగిపోయాయి. ఫలితంగా ఉక్కు, ప్లాస్టిక్, రబ్బర్ తదితర ముడి సరుకుల ధరలూ పెరిగాయని, ఇవన్నీ కూడా అంతిమంగా ఎగుమతుల్నే ప్రభావితం చేస్తున్నాయని రల్హాన్ వివరించారు. అయితే దేశీయ వస్తూత్పత్తి, సేవల ఎగుమతుల్ని కలిసి చూసినైట్టైతే గత ఆర్థిక సంవత్సరం 5-6 శాతం పెరుగుదల కనిపించవచ్చని చెప్పారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఎగుమతులు 825 బిలియన్ డాలర్లు (వస్తూత్పత్తి ఎగుమతులు 437 బిలియన్ డాలర్లు, సేవల ఎగుమతులు 388 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య 2 వారాల కాల్పుల విరమణ సంధితో నౌకల్లో సరుకు రవాణా తిరిగి ప్రారంభం కాగలదన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా రల్హాన్ వ్యక్తం చేశారు. అయితే అధిక వడ్డీరేట్లు ఎగుమతిదారులకున్న రుణ లభ్యత అవకాశాలను దెబ్బతీస్తున్నాయని, ప్రభుత్వం ఈ విషయంలో ఊరట కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.2024-25లో గల్ఫ్ దేశాలతో భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం 178 బిలియన్ డాలర్లు (రూ.16.55 లక్షల కోట్లు). ఎగుమతులు 56.87 బిలియన్ డాలర్లు, దిగుమతులు 121.67 బిలియన్ డాలర్లు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.